యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక పక్షపత్రిక

**CHRISTAVANAADU**
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 7 సంచిక : 15 ఎడిటర్ : వై.కనకరాజు 2013 మే 1-15 పేజీలు : 8 ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు


ఇబ్బందులు ఏర్పడినప్పుడే తమ బలం, బలహీనతలేంటో తెలుస్తాయి. *స్త్రీ నిధి పథకం సభలో...*
- ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి





యేసుక్రీస్తు సేవకు ఆటంకులు శరీర స్వస్థతలను కోరుకునేవారే! *విశాఖ సభల్లో...*
-బ్రదర్ పి. సతీష్‌కుమార్,
హైద్రాబాద్.

యుద్ధంలో గెలవడమంటే శత్రువును చంపడం కాదు.. ఓడించడం.
- పవన్‌కళ్యాణ్, *జల్సా చిత్రంలో*






**సా**మాజిక జీవన విధానంలో ఒకరికొకరు ఉపకారం చేసుకొనుట మనమనేకసార్లు చూస్తుంటాం, మనమూ చేస్తుంటాం. అది మానవత్వం. ఆయా ఉపకారాలు వారి వారి స్థోమతను బట్టి ఉంటాయి. ఉపకారమన్నది అనేక విధాలుగా ఉంటుంది. కొన్ని ఉపకారాలు అప్పటికి ఆదరణగా ఉంటాయి. మరికొన్ని జీవించినంతకాలం గుర్తుంచుకోదగినట్లుంటాయి. అవి శరీర అవసరాల్ని తీర్చేవిగా ఉం టాయి. కాని కొందరు చేసిన ఉ పకారాలు మనల్ని అధ్యాత్మికంగా బలపర్చి దేవుని గూర్చిన ఆలోచనను కల్గిస్తాయి. ఇవి అతి ప్రాముఖ్యమైనవని. ఈ విధమైన ఉపకారం పొందేవారు దేవుని కొరకు తమ బ్రతుకులను అర్పించుకుంటారు. తద్వారా దైవిక సంబంధమైన కార్యాలను జరిపించి, మానవులలో దేవునియందు భక్తి పెరుగుటకు దోహదపడతారు. ఏదేమైనప్పటికి ఉపకారమందించుటనేది ఓ గొప్ప విషయం ఒకరిని బట్టి ఒకరు ప్రేరేపించబడి 4లో..







N ORTH E AST W EST S OUTH

## 'బంగారు తల్లి'లో పక్షపాతం?!



'**బం**గారు తల్లి' సియం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన బంగారు పథకం. ప్రతి ఆడపిల్ల పుట్టినప్పట్నుంచి ప్రయోజకురాలైనంత వరకు ఆలంబనగా నిలిచే పథకం. అందులో సందేహం లేదు. సియం కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్‌కు ప్రజలు తిరిగి పట్టం కట్టాలన్న తపనతో ప్రవేశపెట్టిన పథకాల్లో ఇది అత్యున్నతమైందనుటలో సందేహం లేదు.. కాని, ఆడపిల్లలందరికి ఇది వర్తించకపోవుట లోపమే! కేవలం తెల్ల కార్డున్న వారికే ఇది వర్తిస్తుందనుట ఎంత వరకు సబబు అని 'గులాబి' కార్డున్న అనేకులు ప్రశ్నిస్తున్నారు. తెల్లకార్డు దారుల్లో గొప్పవారు, గులాబి కార్డున్న మా బోటి వారిలో బీదలు లేరా అని అడుగుతున్నారు. సియం గారూ! ఈ విషయంలో కాస్త దృష్టించాలనీ వారు కోరుతున్నారు. మిస్టర్ క్లీన్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర చరిత్రలో పేరొందిన కిరణ్ కుమార్ రెడ్డి ఈ విషయంలో ఏం చేయనున్నారో వేచి చూడాల్సిందే!




## జగన్.. జైలు.. బెయిలు!



**ఆ**ర్థిక నేరంపై అభియోగాలెదుర్కొంటున్న జగన్‌కు బెయిలు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు సమ్మతించలేదు. దీనిపై వైయస్సార్‌సిపి వారు కోర్టునే తప్పుపట్టే విధంగా స్పందించుటను చాలామంది తప్పు పడుతున్నారు. బెయిలుకు ప్రయత్నించే ముందోమాట, తిరస్కరణకు గురైన తర్వాత కోర్టు, సిబిఐపై మరో మాట మాట్లాడుట తగదంటూ హితవు పలుకుతున్నారనేకులు. ఏదేమైనా జగన్ జైలు.. బెయిలుల గురించిన చర్చలే రాష్ట్రమంతా షికారు చేస్తున్నాయి. ఏం జరగనుందో తేలాలంటే సెప్టెంబర్ వరకు ఆగాల్సిందేనంటూ తీర్పును బట్టి విశ్లేషిస్తున్నారు. అంత వరకు జైలు జగనే! ఈ తీర్పు క్రైస్తవనాయకులు కొందరిని మనస్థాపానికి గురిచేసిందని తెలుస్తోంది.




విశాఖలో...

## క్రీస్తు రెండవ రాకడ మహోత్సవములు

2లో..



వీరు దుర్బోధలు చేయలేదా ?! 2లో..

యునైటెడ్ ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ (UIRC) వ్యవస్థాపకుడు షఫి దుర్బోధలు నమ్మొద్దు! 7లో..

గందరగోళంలో బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ

హైద్రాబాద్‌లో చర్చి ఆస్తుల గొడవ

*లోకోక్తి :* తోటివారితో మంచిగా జీవించు, నీ మంచితనాన్ని తోటివారికి పంచు, అదే నిన్ను ఎల్లప్పుడూ కాపాడుతుంది.
- టాల్ స్టాయ్.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

# స్వస్థతల వెంటపడొద్దు

- బ్రదర్ పి. సతీష్ కుమార్



■ గారడీ సీమోన్లు ఎక్కువయ్యారు

■ గారడీలను నమ్మొద్దు

■ వాక్యాన్నే విశ్వసించండి

**విశాఖపట్నం :** హైద్రాబాద్ కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు బ్రదర్ పి. సతీష్ కుమార్ విశాఖలో కల్వరి మహోత్సవాలను జరిపారు. సుమారు 30 మంది స్థానిక కాపర్లకు ఒక్కొక్కరికి 'సూటు' ఇచ్చారు. తగు విధంగా సన్మానించారు. స్థానిక రాజకీయ వేత్త డా. టి. సుబ్బిరామిరెడ్డి ఈ కార్యక్రమానికి ఆహూతులై క్రైస్తవుల క్రమశిక్షణను కొనియాడారు. అనేక రకాలుగా తమ సహాయం క్రైస్తవుల కుంటుందని భరోసా ఇచ్చారు. వెంటనే డా.పి.సతీష్‌కుమార్ స్పందిస్తూ అవి తప్పిపోకుండా నెరవేరాలని మనం ప్రార్థించాలన్నారు. అలాగే బోధలో స్వస్థతలంటూ మోసాలు చేసే గారడీ సీమోన్లు క్రైస్తవ్యంలో ఎక్కువై పోతున్నారని, వారి యెడల విశ్వాసులు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. చాలామంది వారి మాయలో పడిపోతున్నారని, అది వారికి మంచి చేయదన్నారు. వాక్యమే మనకు అన్ని విధాలా మేలు చేస్తుందన్నారు. శరీర స్వస్థతల కోసం పరుగులు తీస్తూ ఆత్మను రోగాల బారిన పడవేసుకోవద్దన్నారు. దీనిపై అనేక మంది అనేక రకాల చర్చలు చేసారు. హైద్రాబాద్‌లోనే గాక రాష్ట్రమంతా ఈ స్వస్థతలను గురించి చర్చోపచర్చలు జరుగుతున్నాయి. అందుకు సంబంధించిన వివరణ 'క్రైస్తవనాడు' పాఠకులు త్వరలో చదువగలరు. అందు ఎవరేంటన్నది విశదమవుతుంది. అంత వరకు కాస్త ఓపిక పట్టాలని పాఠకులను కోరుతున్నాం.




## స్వస్థతల పేరట ప్రార్థనా తైలాలు / రుమాళ్లు అమ్మేవారు


## దేవుని వాక్యమెరుగని వారు.. మోసగాళ్లు.. దొంగలు!

వివరణ రాబోవు ప్రత్యేక 'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ ఇవ్వనున్నారు. చదవండి.. చదివించండి.. అనేకులతో పంచుకోండి! సత్యమేంటో ఎరగండి క్రైస్తవ్యంలో జరిగే దుర్బోధలను పారద్రోలండి.

## వీరు దుర్బోధలు చేయులేదా ?!



పి.డి. సుందరరావు




రంజిత్ ఓఫీర్



ప్రొ. ఎఫ్రాయిమ్



డా. బొంకూరి జాన్



ఐజక్ ఇ. కుసుమా

ఇంకా మరి కొందరు బోధకుల, గాయకుల ఫోటోలు తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో పాఠకులు చూడగలరు.

వారి బోధలు దుర్బోధలని నిరూపించే వివరణలు జులై నుంచి చదువగలరు.

# క్రీస్తు రెండవ రాకడ మహోత్సవములు



ప్రసంగిస్తున్న రెవ.డా జి. ఐజయా



ప్రసంగిస్తున్న బిషప్ ఎం. మోహనరావు

**గాజువాక, విశాఖపట్నం :** స్థానిక క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ ఎం.మోహన రావు, స్థానిక సంఘాలు గాజువాకలో 'క్రీస్తు రెండవ రాకడ మహోత్సవములు' పేరట సభలు జరిపారు. రెవ.జి.ఐజియా (బిట్రగుంట), బిషప్ ఎం.మోహన రావు ప్రసంగించారు. వర్షం ఆటంకం లేకుండా జరిగినందున దేవునికి స్తోత్రము చెల్లించారు. నాలుగు దినాలు క్రీస్తును గురించి, రాకడను గురించి ప్రసంగాలు జరిగాయి. స్థానిక నాయకులు, కాపర్లు పాల్గొనగా స్థానిక సంఘాల క్వయర్ వారు పాటలతో సహకరించారు. ఈ మధ్య ఎక్కువగా వాడబడుతున్న బ్రదర్ హనోక్ పాటలతో దేవుని మహిమ పరచారని స్థానిక విశ్వాసులు భావించారు. నాలుగు రోజులు సభలు ఆటంకాలు లేకుండా ఓ క్రమంలో జరిగాయని విశ్వాసులు సంతోషించారు. బిషప్ డి.సంతోష్ బాబు, డా.లూక్ భాస్కర్ నాయుడు తదితరులు వేధికనలంకరించిన వారిలో ఉన్నారు.

## సువార్త సభల కోసం క్రీస్తు సంఘాల కూడిక



విశాఖపట్నం గాజువాకలోనున్న లంకావారి గ్రౌండ్స్‌లో క్రీస్తు సంఘస్థులు 'బహిరంగ సువార్త సభలు' ఈ నెల 27 నుంచి జరుపనున్నారు. అందుకోసం గతరెండు నెలలుగా స్థానిక క్రీస్తు సంఘాల్లో కూడుకుంటూ ముమ్మరంగా చర్చలు జరుపుతున్నారు. ఆ సంగతి గత 'క్రైస్తవనాడు'లో మీకు తెలిసిందే. దానికి కొనసాగింపుగా ఈనెల 11 తేదిన మురళీనగర్‌లోనున్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ నాయకుడు బ్రదర్ సిహెచ్. చంద్రశేఖర్ గృహంలో విశాఖ, తూ.గో. జిల్లాల్లో పరిచర్య చేస్తున్న క్రీస్తు సంఘ డైరెక్టర్ ముప్పిడి సామ్యూల్ రాజు అధ్యక్షతన జరిగింది.

**"యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొందము రండి" - హోషేయ 6:3**

**ప్రార్థించండి! పాల్గొనండి!! క్షేమాభివృద్ధి పొందండి!!!**

**విశాఖ క్రైస్తవ సహోదరులు నిర్వహించు**

## బహిరంగ సువార్త మహాసభలు

**వేదిక :** లంకా వారి గ్రౌండ్స్, పాత గాజువాక, విశాఖపట్నంలో

**తేదీలు :** 27,28,29 (సోమ, మంగళ, బుధవారములలో) మే నెల 2013

**సమయం :** ప్రతిరోజు సాయంత్రం 6 గం॥ నుండి 9-30 ని॥ల వరకు

**అందరికీ ఆహ్వానము**

ఇట్లు
నిర్వాహకులు

ప్రతి సాయంత్రం ఆంధ్రక్రైస్తవ కీర్తనలు ఆలపించబడును

విశాఖవ్యాలీ బైబిల్ కాలేజ
వారి అభినందనలతో...

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 15 2013 మే 1-15



# తప్పు చెయ్యని అక్షరం!

సహోదరులకు, పాఠకులకు, శ్రేయోభిలాషులకు, కుటుంబీకులలకు నా కృతజ్ఞతలు! 'క్రైస్తవనాడు' మొదట్నుంచి బైబిలును బట్టి వాక్యానుసార వివరణలిస్తుంది.. ఇస్తూనే ఉంటుంది. అందు తన మన తేడాలు, పక్షపాతాలు ఏ కోశానా ఉండవు. దేవుని కోసం, సాటి వారి కోసం ఏవరేమంచి చేసినా 'క్రైస్తవనాడు' ప్రచురించింది.. ప్రచురిస్తూనే ఉంటుంది. అలాగే మాటలు, పాటలు లేక మరేవిధంగానైనా బైబిలు బోధిస్తూ దుర్బోధలు చేస్తే మాత్రం వారెంతటివారైనా ఉపేక్షించదు. ఖండించి సత్యమేంటో తెలిపుటలో వెనుదీయదు. ఆ ఖండనలు అప్పుడు కొందరు జీర్ణించుకోలేకున్నా తర్వాతి కాలంలో నిజాలుగా నిరూపించబడక తప్పదు నిరూపించబడుతున్నాయి కూడా. తద్వారా ఆ రాతలకు ఘనత కలుగుతోంది. ఇది 'క్రైస్తవనాడు' తొలి నుంచీ అనుభవిస్తున్నదే. ఎవరైనా వ్యక్తుల్ని ఆరాధించుట తగదు. దేవుని శక్తిని ఆశ్రయించాలి. దేవున్నే ఆరాధించాలి. మనలో అనేకులు వ్యక్తారాధనలో పడి కొట్టుమిట్టాడుతున్నారు. ఇది ముమ్మాటికి తప్పు. 'క్రైస్తవనాడు' 'సత్యము'నే ఎత్తి చూపుతుంది. 'క్రైస్తవనాడు' అక్షరం తప్పు చెయ్యదు. యేసుక్రీస్తే మాకు తోడు. అందుకు 'దేవునికి స్తోత్రము'. మీ ప్రార్థనలూ ఓ సహకారం.

మాకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ మరోసారి కృతజ్ఞతలు చెబుతూ... 'క్రైస్తవనాడు' కొరకు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని కోరుతూ... తద్వారా మరిన్ని దైవనిగూఢాంశాలు మనం ఎరుగగలం.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

| బైబిల్ | | సైన్స్ |
|---|---|---|
| దేవుని మాట | × | శాస్త్రజ్ఞుల మాట |

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

★ నా నోరు యెహోవాను స్తోత్రము చేయును; శరీరులందరు ఆయన పరిశుద్ధ నామమును నిత్యము సన్నుతించుదురు గాక

## దేవుని అద్భుత నిర్మాణం... మన శరీరమే!

అందువల్లే అది ఆయనకు ఆలయమైంది

దేవుడు మనకు తెలియని ఎన్నో ఆశ్చర్యకర సంగతులు భూమ్యాకాశాలను గురించి బైబిల్లో వ్రాయించారు. అలాగే దేవుడు చేసిన మన శరీరమే ఓ అద్భుతమైన నిర్మాణం. మనుష్యులు ఎన్నో పరిశోధనలు చేస్తూంటారు. వాటిలో విజయాలు, అపజయాలు ఉంటాయి. దేవుడు చేసిన క్రియలు మనుష్యులు చేయలేరు. మనం మన శరీరంలో ఏ భాగం కూడా తయారు చేయలేకపోతున్నాం.. కాని, ఆయన చేతి పనుల మీద మనకి అధికారమిచ్చారని బైబిల్ చెప్పుటను బట్టి భవిష్యత్తులో కొన్నిటిని తయారుచేసుకోగలమని భావిస్తున్నాం. ఇప్పుడు కొన్నివిషయాల్లో మాత్రం మరో శరీరంలో ఉన్నవాటిని ఉపయోగించుకొంటున్నారు. అలాగే కృత్రిమంగా ఎన్నో చేస్తున్నారేగాని శరీరంలో ఏ అవయవాలు సంపూర్ణంగా తయారుచేసే మేథస్సు మనకు ఇప్పటికి లేదన్నది జగమెరిగిన సత్యం. మన శరీరంలో రక్తం దగ్గరనుంచి వెంట్రుకను కూడా తయారుచేయలేకపోతున్నాం. ఎందుకంటే అవి దేవాదిదేవుడు మాత్రమే చేయగలరు కాబట్టి. దేవుడు భూమి పుట్టిన దగ్గరనుండి ఇప్పటివరకు కొన్ని కోట్లమందిని తయారు చేసారు. మన తరంలోనే 700 కోట్ల పైగానే జనాభా ఉన్నారని అంచనా. వారిలో వందశాతం ఒకరిని పోలి మరొకరుండరు. రూపంలో కొన్ని పోలికలు కలిసినా కలవనివి అనేకం. కాబట్టే పోలీసులు నేరస్థున్ని పట్టుకోవడానికి వాటిని ఉపయోగించుకుంటారు. వ్రేలిముద్రల్లో తేడాలను గురించి అందరికీ తెలుసు. దేవుడు చేసిన శరీరంలోగల అవయవాల విలువను మనము లెక్కకట్టలేం. అందుక్కారణం అవి యే ఫ్యాక్టరీలోను తయారయ్యేవిగావు. అందువల్లే వాటిని మనం బ్లడ్ బ్యాంక్, కిడ్నీ బ్యాంక్, ఐ బ్యాంక్ ఇలా అనేక రకాలుగా భద్రపరుస్తున్నారు. దీన్ని బట్టి దేవుని మేథస్సు, జ్ఞానం అద్వితీయమని గుర్తించాలి. అందుకు సాక్ష్యంగా దేవుని దృష్టిలో ఓ చిన్న సంగతిని చెబుతున్నా.. వరుసగా ఓ వెయ్యి మందికి పేర్లు వరుసగా పెట్టమంటే ఓ పేరు రెండవసారి రాకుండా పెట్టుట అసాధ్యం. కావాలంటే ప్రయత్నించి చూడండి. అదే దేవుడైతే? ఆలోచించండి! బైబిల్లో ఈ వాక్యం చదవండి...

**★ మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటికన్నిటికి పేరులు పెట్టి పిలుచువాడే గదా. తన అధికశక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను ఆయన యొక్కటియైనను విడిచిపెట్టడు.**

తొలి మానవుడైన ఆదాము ఆ విధంగానే భూజంతువులకన్నిటికి పేర్లు పెట్టినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. దేవుని సహవాసం పాపం చేసి వీడుటవల్ల అట్టి భాగ్యం మనుషులకు లేకుండా పోయిందని మనం నమ్ముతున్నాం. అనంత జ్ఞానియైన దేవుడు ప్రతీ మనిషిని చేసిన విధానం ఎంతో అద్భుతం, కాదనగలవారెవరు? కాబట్టే మనిషి చనిపోయిన తరువాత ఆ మనిషి తాలూక అవయవాలు దానం చేయమని ప్రకటనలు ఇస్తున్నారు. కారణం శరీరంలో ప్రతి అవయవం అంత విలువైనది. దేవుడు చేసారు కాబట్టే ఆ విలువ. మనుష్యులు చేసిన ప్రతి వస్తువుకు ఈ రోజున్న రేటు రేపుండదు. సెల్‌ఫోన్నే తీసుకుంటే, 10 సంవత్సరాల క్రితం ధనికులు మాత్రమే ఉపయోగించే విలాసవంతమైన పరికరం. ఇప్పుడు ప్రతి ఒక్కరిదగ్గర చూస్తున్నాం. ప్రతి చిన్న విషయానికి సెల్‌ఫోనే. అంటే జ్ఞానాభివృద్ధి అయ్యేకొలది పరికరాల విలువ పడిపోతుంది. కాని దేవుని జ్ఞానం అలాంటిది కాదు. ఎల్లప్పుడూ విలువైనదే. అలాగే మనం కూడా దేవునిలో విలువగలవారిగా గుర్తించబడుతున్నాం. తద్వారా మన మహిమ రెట్టింపవుతుంది.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?!:*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

**CHRISTAVANAADU ON LINE A/C**
*Current Account No.* : 13 96 111 00 00 00 52
Andhra Bank, 1396 - Adarsh Nagar Branch,
Visakha-530 040. IFSC Code : ANDB0001396

*డి.డి లు / ఎం.ఓ లు పంపవలసిన చిరునామా :*
*Head Office :* Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India. 9346960601, 9490266640
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

# రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో వాక్యానుసారంగా వివరించే అంశాలు...!

❑ క్రైస్తవులకు ముగ్గురు దేవుళ్ళా?! ❑ యేసుక్రీస్తు దేవుడు కారా? ❑'సిలువ, దానికో ఛున్నీ' (సిలువ, దానికో ఛున్నీలాంటి వస్త్రం ఉన్న చిత్రాలు చూపే క్రైస్తవులు విశ్వాసులకు నేర్పేదేంటి? అవి చూపుకి అందంగా కన్పడినంతమాత్రాన దేవుని వాక్యానికి అనుకూలమని భావించవచ్చా?) ❑ యేసుక్రీస్తు ఫొటో ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా? ❑ క్రీస్తు సంఘమే పరలోకం వెళ్తుందా? ❑ వివాహాల్లో హిందూ సాంప్రదాయాలు పాటించొచ్చా? ❑ మూడుముళ్ళు... తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలకు సాదృశ్యమా? ❑యెరూషలేమును గూర్చి క్రైస్తవ టి.వి.చానళ్లలో చెబుతున్నది లేఖనానుకూలమా? ❑ బైబిల్‌పై క్రైస్తవేతరుల, ఇస్లాం బోధకుల ప్రశ్నలకు జవాబులు ❑ తప్పుడు బోధకుల నోళ్లు మూయించేది విశ్వాసులే! ❑ ప్రార్థనా వీరులా..?! ❑ స్వస్థతావరం గల భక్తులా..? ❑ ప్రవచనాలు చెప్పగలరా..? ❑ పరిచర్యా ముసుగులో ఆస్తులు కూర్చుకొనుట తగునా? ❑ తీర్పు తీర్చకూడదా? ❑ సేవకులను ఏమీ అనరాదా? ❑ షరరబ్బబ్బబ్బబ్బ ఇదో భాషా? ❑ తెలుగు బైబిల్లో తప్పులున్నాయా? ❑ హీబ్రూ గ్రీకు భాషలు నేర్చుకొనుట తప్పనిసరా..? ❑ 'బహిరంగంగానే అబద్ధాలు' (సభల్లో... 'ఇదిగో ఇక్కడ పరిశుద్ధాత్మ దేవుడు సంచరిస్తున్నాడు', "ఆయన గాయపడిన హస్తం మనపై అల్లాడుచుండుట చూస్తున్నా.." అనుట వింటాం! ఆ మాటలు నమ్మవచ్చా..?) ❑ సంఘాల్లో, ఫెలోషిప్పుల్లో రాజకీయాలు? ❑ బైబిల్ ఎరుగని కాపర్ల, నాయకుల పిల్లలు! ❑ 'మొదట యేసే తర్వాతంతా కాసే!' (మొదట్లో 'యేసు'ప్రభువు! తర్వాతి దినాల్లో 'కాసు'ప్రభువే!) ❑ రూపాయలకు డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బోగస్ బైబిల్ కాలేజీలు! ❑ అనాధలను ఆదరిస్తామంటూ అడుక్కుతింటున్నవారెందరో! 'సొమ్ము అనాధలది సోకు వీళ్ళది, వీరి పిల్లలది'. ❑ ఆశీర్వాదమంటే స్కార్పియో, స్కోడా కార్లు, మేడలేనా? ❑ 'సేవకివ్వబడిన సొమ్ములు ఆస్తులుగా మారుతున్న వైనం!' (సేవకివ్వబడిన సొమ్ములతో ఎకరాలకు ఎకరాలు స్థలాల్లో క్యాంపస్‌లు నిర్మించుకొనుటను బైబిల్ సమర్థిస్తుందా?) ❑ రూమాళ్ల వ్యాపారం ❑ 'మోసాల్లో ఇదోరకం!' (మా టి.వి. ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారు) ❑ దెయ్యాలు వెళ్లగొడతామంటుంటారు ❑ అమాయక విశ్వాసులను మభ్యపరిచి మోసగించే 'లైవ్ ప్రోగ్రాములు' ❑ 'దేవుడు ఇప్పుడే మాట్లాడాడు, కన్పడ్డాడు' అంటూ మోసగిస్తారు.




*(మొదటిపేజీ తరువాయి...)*

అక్కర గలవారికి ఉపకరించుట అత్యావసరం. అలాంటివారిని కూడా కొందరు విమర్శించుట మనకనేకసార్లు వినపడుతుంది. అటువంటి వారెవరైనా ఒకటాలోచించాలి. మనం చేయనిది వారు చేస్తున్నారని, దానివలన అనేక కుటుంబాలు ఆదరించబడుతున్నాయని తెలుసుకోవాలి. తద్వారా వారు కూడా వీలున్నంతమట్టుకు ఎదుటివారికి ఉపకారం చేయుట వారికి ఎంతో మేలు. అలా అందరూ మొదలుపెడ్తే ఈ లోకంలో ఎవరికి లోటుంటుంది? ఆలోచించండి. సర్వమానవ సౌభ్రాతృత్వం వెల్లివిరిస్తుందనుట అతిశయోక్తి కాదు.

ఉపకారం చేసే వారిని అందరు గౌరవ పూర్వకంగా చూస్తారు. వారిని లోకం పరోపకారి అని కూడా సంభోదిస్తుంది. అట్టివారు వారికొరకు వారి కుటుంబాల కొరకు మాత్రమే కాకుండా పరిసర వాసులందరికిని చేతనైనంతమట్టుకు సహకారులుగా ఉంటారు. ఇట్టివారిలో మనం ఉన్నామా లేమా అన్నది ముఖ్యం. ఎందుకంటే అనేక చోట్ల కొందరి గురించే ఉపకారులని వింటుంటాం. మరి ఆయా చోట్ల ఉన్న మిగతా వారి గురించి వినలేము. అందరికి సహకరించే గుణం ఉంటుందని గ్రహించాలి. కాని కొందరు స్వార్థంతో తమకున్న ఆ మంచి గుణాన్ని చంపేసుకుంటారని పెద్దలు చెప్తుంటారు.

ఎవరైనా తమకున్నదాంట్లోనే కొంత ఎదుటివారికి ఉపయోగ పడేలా చూడాలి. అలా అందరూ ఎదుటివారికి ఉపకారం చేయుట అలవాటు చేసుకుంటే మేలు. ఒకరికి ఉపకారిగా మారాలంటే మన దగ్గర తగినంత ధనం ఉండాలి కదా బ్రదర్ అంటారేమో! అన్ని ఉపకారాలకు ధనం ప్రాముఖ్యం కాదని ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. ఇక కలిమి కలవారందరూ ఉపకారస్థులా అంటే అలాగనలేము.

ఒకరికొకరు అవసరాల్లో సహకరించుకొనే ఏ ప్రాంతమైనా, జిల్లాయైనా, రాష్ట్రమైనా సుఖశాంతులతో వర్థిల్లుతుంది. మనదేశం ఆ విధంగా వర్థిల్లాలని ఆశిస్తూ దేవున్ని ప్రార్థిద్దాం.

ఇంతవరకూ మనం చేసిన, చేస్తున్న ఉపకారాల గురించి చదివారు. ఇటువంటి సహాయాలు చేస్తున్నవారు వారున్నంతకాలమే చేయగలరు. పొందిన వారు కూడా జీవించి ఉన్నంతవరకే పొందగలరు. భౌతిక అవసరాలకు సహకరించువారినే పరోపకారి అని పిలుచుకుంటే, దేవుని ఎరిగిన మనం దేవుని ఏమని పిలవాలి? ఒకసారి ఆలోచించండి! ఎందుకంటే దేవుడు మనం భూమిపై పడక ముందే మనకవసరమైన సృష్టిని చేసినవారు. సృష్టిలో నీరు, గాలి, చెట్లు, సూర్యచంద్ర నక్షత్రాలు, జీవులు ఏమి లేకపోయినా మానవులు మనజాలరు. మన పుట్టుకకు ముందే మనకివన్ని అవసరమని తెలిసిన దేవుడెంత జ్ఞానియో? ఈ విషయం మనలో ఎందరు ఆలోచించి ఉంటారు. మన పుట్టుకకు ముందే సృష్టిని చేసి, మనక వసరమని (ఆయనకు అవసరం లేదు) ప్రేమతో మన కిచ్చిన దేవుడు మన యెడల చేసినది ఉపకారమా? మహోపకారమా? అంటే ఆయన చేసినది మహోపకారమే సుమా! మనకు తరతరాలుగా ఉపయోగపడే సృష్టి దేవుడు చేసిన మహోపకారాలలో ఒకటి. అంతటి దేవునిని ఎప్పుడైనా అంతటి ఘనమైనవాడిగా ఎంచుతున్నారా? ఘనపరుస్తున్నారా? ఆయనిచ్చిన వాటిలో రవ్వంతే ఆయనకిస్తూ అదే పదివేలు అని తలచువారిగా ఉంటున్నారా? ఆలోచించాలి!

ఆయన చేసినది యావత్తూ మనకోసమేనన్నది నిజమని మీకన్పిస్తే ఆయన ఎందుకు చేసుంటారు? అన్న ప్రశ్నకూడా మీకు ఉదయించాలి. అది తెలుసుకోవాలంటే దేవుని జ్ఞాన గ్రంథమని మనం నమ్మే బైబిలును పరిశోధించుట తప్పనిసరి. బైబిల్లో క్రీస్తుకు పూర్వం వ్రాయబడి, మహారాజైన దావీదు నోట పలికినదైన వచనం చదవండి.

**★ నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన 'ఉపకారములలో' దేనిని 'మరువకుము'**

పై దేవుని మాటలో దేవుడు మననుండి కోరుకున్నదేమిటో కొంత తెలుస్తుంది.

**★ నా అంతరంగమునున్న సమస్తమా ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.**

మరికొంత ఈ వాక్యంలో తెలుస్తుంది. మన అంతరంగంలో ఏముంటుంది? అంతరంగంలోనే తోటి వారిని ప్రేమించాలనే సత్సంకల్పాలే గాక రకరకాల ఆలోచనలు, ఆవేదనలు, అక్రమాలు, అమానుషాలు, మొదలగునవి పుడతాయి. అందువల్ల దేవుడు మనల్ని మన అంతరంగాలలో ఉన్నవాటితో సహా గమనిస్తుంటారన్నది గుర్తుంచుకోవాలి. అంతరంగంలో చెడుంటే దేవుడు పరిశుద్ధుడు గనుక మనయందున్న చెడును తొలగించి ఆ చోట ఆయన తన పరిశుద్ధతను నింపును. మంచి ఉంటే ఆ మంచిని అనేకులకు మేలుకరంగా విస్తరింపజేయును. అందుకోసమే దేవుడు తన ప్రియకుమారునిగా ప్రభువైన యేసుక్రీస్తును ఈ లోకానికి పంపినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది.

**★ సత్యవంతుడైన వానిని (దేవునిని) ఎరుగవలెనని దేవుని కుమారుడు (యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమును గ్రహించియున్నాడని యెరుగుదుము.**

ప్రభువైన యేసుక్రీస్తు జీవించు కాలంలో దేవుని ఉన్నతత్వాన్ని, మహోపకారత్వాన్ని లోకానికి తెలియజేసినట్లు బైబిలునందు మనమనేక చోట్ల చూస్తాం. ఈ శరీరము నిష్ప్రయోజనమని ఆత్మయే మనలను జీవింపచేస్తుందని చెప్పినమాట ఆనాటినుండి నేటిదినాల వరకు ఆశ్చర్యమే. కాదనుటకు, ఆ మాట తప్పనుటకును తగిన ఆధారం కనబడుట లేదన్నది నిర్వివాదం. ఎందుకంటే మనుషులు చనిపోతున్నారు. అప్పటివరకు అందరితో మాట్లాడినవారు అర్థంతరంగా తమ మాటలను ఆపివేస్తూ అచేతనంగా మారిపోవుట చూస్తుంటాం. దాన్నే మరణమంటాం. వారి రూపంగల శవం అక్కడే ఉం టుంది. కానీ అది మాట్లాడదు, కదలదు. ఎంత భద్రపరచినసూ తిరిగిలేవదు, పాడైపోతుంది. ఆ శవాన్ని మనమేమి చేసినా ఎందుకు నన్నిలా చేస్తున్నారని ప్రశ్నించదు. అందుక్కారణం మన ప్రభువైన యేసుక్రీస్తు పలికినట్లు ఆ శరీరాన్ని జీవింపజేసే 'ఆత్మ' ఇప్పుడందులో లేదు గనుక అదలా నిష్ప్రయోజనంగా ఉండిపోతుందని గ్రహించగలం. ఆత్మలేని శవంతో ఎవరికి ప్రయోజనం? కొన్ని ప్రయోగాలు చేయువారికి తప్ప. అందును బట్టి మనం జీవించి ఉండగానే, మనల్ని బట్టి లోకాన్ని ఎంతో ప్రేమించిన దేవుని మహోపకారాన్ని తలచి, ఘనపరచవలసినవారము. దేవుని ఎలా ఆరాధించాలనే సత్యాన్ని కూడా ఆత్మనుగూర్చి, శరీరాన్నిగూర్చి బయలుపరచిన ప్రభువైన యేసుక్రీస్తు మాటలలోనే చూద్దాం....

**★ దేవుడు (మనందరికి తండ్రి) ఆత్మ గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను, సత్యముతోను, ఆరాధింపవలెననెను. తనను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.**

మన శరీరాలను భూమిపై చలింపజేయు ఆత్మ మనయందుండగానే ఆత్మతోనూ, సత్యము (సత్యవంతుడైన దేవుని మాట) తోనూ దేవుని ఆరాధింపబద్ధులమని ఎరగండి. ఎందుకనగా దేవుని వాక్యమైన బైబిలునందు మృతులును, మౌనస్థితిలోనికి దిగిపోవువారును యెహోవాను స్తుతింపరని వ్రాయబడింది! జాగ్రత్తపడదాం. ఒకవేళ పాతాళములో దిగిన తరువాత అవకాశముంటుందా అని అనుకొనుటకు అవకాశమే లేదుసుమా!

**★ పాతాళమున నీకు స్తుతి కలుగదు, మృతి నీకు కృతజ్ఞతాస్తుతి చెల్లింపదు. సమాధిలోనికి దిగువారు నీ సత్యము (వాక్యము)ను ఆశ్రయించరు. సజీవులే కదా నిన్ను స్తుతించుదురు. ఈ దినమున నేను సజీవుడనై నిన్ను స్తుతించుచున్నాను**

చదువబడిన దేవుని వాక్యం వలన మనకు తెలిసిందేమంటే ఈ లోకంలో జీవించియుండగానే దేవుని స్తుతింప బద్దులం. దేవుడు మనందరి యెడల చేసిన మహోపకారములనుబట్టి ఆయనను మహోపకారిగా మనం ఘనపరస్తూ, ఇతరులచే ఘనపరచేట్లు చేయాలి. అది క్రైస్తవుల లక్ష్యం కావాలి. మీరలా ఉన్నారా? లేకుంటే.. ఏమవుతుందో, ఏం పోగొట్టుకుంటారో ఎరగాలి.

**★ చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనియైనను నీ శక్తిలోపము లేకుండా చేయుము. నీవు పోవు పాతాళమునందు పనియైనను, జ్ఞానమైనను లేదు.**

పై దేవుని మాటను కూడా త్రోసివేసి, పాతాళంలో బోధలుంటాయి, అక్కడ వినొచ్చు, బోధించొచ్చు అనుకొని మోసపోకండి. అలా అని మీకెవరైనా బోధిస్తే అది బైబిలుకు వ్యతిరేకమని గ్రహించుకోండి. ఇందు విషయమై మనకు ఆధారము గల మరియొక దేవునిమాట ప్రభువైన యేసుక్రీస్తు పలికినది చదివి గ్రహించండి.

**★ చేయుటకు నీవు (తండ్రియైన దేవుడు) నాకిచ్చిన పని నేను (యేసుక్రీస్తు) సంపూర్ణముగా నెరవేర్చి "భూమిమీద" నిన్ను (తండ్రియైన దేవునిని) మహిమ పరిచితిని.**

పై మాటను బట్టి మానవులందరికి ''మహోపకారి''యైన దేవునిని, ఆయన ప్రియకుమారుడైన యేసుక్రీస్తు (బైబిలు)ను మనం బ్రతికుండగానే మహిమపరచాలి. జాగ్రత్త సుమా!

***గమనిక*** : 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగుక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుక్కారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

# అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

# అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/ పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

# దళిత క్రైస్తవులారా..!

మీ పయనమెటు?!

రచన : సిహెచ్. ప్రభాకర్

వచ్చే 'క్రైస్తవనాడు'లో. తప్పక చదవండి! మీ స్పందన తెలియజేయండి!!

# అమృతవర్షిణి నూతన శాఖ ప్రారంభం!

**పెందుర్తి, విశాఖపట్నం :** రాష్ట్రమంత్రి ఘంటా శ్రీనివాసరావు, స్థానిక ఎంఎల్ఏ పంచకర్ల రమేష్‌బాబు 'అమృతవర్షిణి' నూతన శాఖను పెందుర్తిలో ప్రారంభించారు. పొదుపుపై అవగాహన కల్పిస్తూ మంత్రి ఘంటా శ్రీనివాసరావు పొదుపును అందరూ తప్పక ప్రోత్సహించాలి, అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ సంస్థ మరింత అభివృద్ధి చెంది సేవల్ని అందించాలని ఆశిస్తున్నామన్నారు. డైరెక్టర్ ప్రభాకర్ మట్లాడుతూ క్రైస్తవ సోదరులకు మరియు సీనియర్ సిటిజన్‌లకు రుణవడ్డీలపై ప్రత్యేక రాయితీ కల్పిస్తామని చెప్పారని అమృతవర్షిణి మేనేజిమెంట్ వారు 'క్రైస్తవనాడు'కు తెలిపారు.

# చాకిరేవు

-ఎడిటర్

# ఆస్తులు కూర్చుటెందుకు?!

## ★ మోసపోకుడి దేవుడు వెక్కిరించబడడు.

క్రైస్తవలోకంలో ఎందరో ఒకనాటి తమస్థాయి హీనమని నేడెంతో ఘనమని ప్రకటించుకొనుట చూస్తుంటాం. మంచిదే, దేవునికే మహిమ. అటువంటి వారు ఆ మహిమను దేవునికెన్నాళ్ళు ఉంచుతున్నారు? ఆలోచించాలి. ఒకనాటి వీరి ప్రయాసను చూసి, ప్రభువు వీరిని నమ్మి వీరిని అంతటివారిగా చేసుండొచ్చు? తన పరిచర్య 'ఎంతో సక్రమంగా' జరిగిస్తారని నమ్మిన దేవుని పరిచర్యలో వీరు చేసేదంతా 'అక్రమమే'! ఈ విషయం వీరి జీవన విధానం చూస్తే ఇట్టే అర్థమైపోతుంది ఎవరికైనా అన్న చర్చలే విశ్వాసుల్లో అనేక చోట్ల వినగలం, చూడగలం. వీరి బ్రతుకుల్లో తెల్లవారితే చాలు ఆస్తుల లెక్కలే. క్రీస్తు మాటలు ఆచరణలు వీరి జీవితాల్లో మచ్చుకు కన్పడవు. అవెప్పుడో మరిచిపోయినట్లే కన్పడతారు. వీరి చెంతకు ఎవరైనా కాపరి, విశ్వాసి, సువార్తకుడు లేక ప్రభువు పరిచర్యను చేయువారు వెళ్తే వీరి నోటంట అనర్గళంగా ప్రభువును గూర్చిన మాటలే వస్తాయి. లేఖనాలెన్నో వల్లెవేస్తారు. వారికి ప్రభువును గూర్చి తెగ చెప్తుంటారు. ఒకనాటి దినాల్లో వీరెంతో ప్రయాసతో తిరిగిన ఊళ్ళు వీరికిప్పుడేమాత్రం గుర్తురావు. ఆరోజులే వేరండి! అంటారేగాని ధనం కల్గిన తర్వాత రోజులెలా మార్తాయో వీరిని చూసి గ్రహించవచ్చు. మారేవి రోజులు కావు. రోజులెప్పుడు ఒకలానే ఉంటాయి. దేవుడు చేసిన నియమాన్ని అవి దాటవు. వాటికా స్వాతంత్ర్యత లేదు. స్వాతంత్ర్యమున్న మనుష్యుల్లోనే మార్పు. మన పాపాల్ని బట్టియే దేవుని చిత్తప్రకారం ప్రకృతిలో వికృతమైన మార్పులొస్తున్నాయని బైబిలు ఖండితంగా చెప్తుంది. ధనం లేని దినాల్లో దేవుడెల్లప్పుడు గుర్తుంటారు. సేవ సేవంటూ ఊర్లన్నీ తిరుగుతూ బ్రతుకును గడుపుతారు. దేవుడు తగుమాత్రం సహాయం ఎవరిద్వారానైనా చేస్తే ఇక వారి వెంటే పడి ప్రభువును ప్రక్కన పడేసే వారెందరో. నేడు విదేశీ, స్వదేశీ దానాలు పొంది ధనవంతులుగా చలామణి అవుతున్న వారిలో అత్యధిక శాతం వారు ఈ కోవలోకే వస్తారనుటలో సందేహంలేదు. విదేశీయులైనా స్వదేశస్థులైనా ఇచ్చేది పరిచర్యకు. పరిచర్యలో మొదట దేవుని కోసం, తర్వాతే మన కోసం అన్న ఆలోచన అందరూ కలిగుండాలి. అనగా మొదటంతా దేవునికోసం ఖర్చుచేయాలి. దేవుని పని మనం చేస్తే మన పని దేవుడు చేస్తాడు. అదే విశ్వాసమంటే.

ధనమొచ్చిన తర్వాత ఎందరో సేవకుల్ని ఆ ధనమే పాలిస్తుంది. దేవుడు వారి క్రియల్లో కనబడరు. ఇన్‌వెస్ట్‌మెంట్లు అనేక రూపాన వీరి జీవితాల్లో కన్పడుతుంటాయి. అనేక విలాస వస్తువులు వీరిండ్లంట ఉంటాయి. కొన్ని అవసరం లేకున్ననూ మెహర్బానీకి కొంటారు. కొందరి ఇండ్లు, ఇండ్ల స్థలాల లెక్కే తెలియదు. మరికొందరైతే ఊళ్ళకు ఊళ్ళే కొనేయాలను కుంటుంటారు. తద్వారా తమ ఆధిక్యత కనబర్చవచ్చునని వీరి ఉద్ధేశమేమో! అవన్నీ కొవడం తప్పని చెప్పట్లేదు కానీ ఎలా వచ్చిన సొమ్ముతో అవి కొంటున్నారు? ఆలోచించాలి!

బైబిల్లో ఎక్కడైనా క్రీస్తు ఆస్తులు కూర్చమన్నారా? ఆత్మలు కూర్చమనే కదా మనకి చెప్పారు. మరెందుకు క్రీస్తు పేరున ఉదారంగా వచ్చిన సొమ్ముతో ఆస్తులు కొనుట? వాటివలన క్రీస్తుకేం లాభం, వీరికి వీరి కుటుంబాలకే లాభం. దేవుడు అనుమతించక పోతే వీరెంత కూర్చిననూ వీరు వీరి కుటుంబాల వారు వాటిని అనుభవించగలరా? ఆలోచించండి. మరెందుకు అనవసరంగా వృధా ప్రయాస. ఏమీ లేనివాడు సహాయం చేసిన దేవుడు కడవరకు సహకరించరా? కుటుంబాన్ని కాపాడరా? అన్న సందేహాలు క్రైస్తవులకు ఉండ తగునా? సందేహమున్నవారే ఆస్తులు కూర్చుకుంటూ అవే వారిని, వారి కుటుంబస్తులను కాపాడతాయని భ్రమపడతారు. అట్టి వారు చేయు సేవ ఆస్తులు కూర్చుటయే. వారికున్నది దేవునియందు అవిశ్వాసమే ఏమీలేని నాడున్న విశ్వాసం అన్నీ కల్గిననాడు లేకపోవుట ఎంత దురదృష్టకరం.

సొంత సొమ్ముతో వ్యాపారాలు, ఉద్యోగాలు చేసి ఆస్తులు కూర్చుకుంటే ఎవరూ తప్పుపట్టరు. సేవాపరిచర్యల కొరకు దేవుని వలన ఇవ్వబడిన దానం ఆస్తులుగా మార్పు చెందుట దేవుని మోసగించుటయే. దేవుని మోసగించుట మనుష్యులకు సాధ్యంకాదు. అయినాసరే అట్టివారు కొన్నాళ్లు వైభోగాలను అనుభవించుట దేవుడెందుకు చూస్తూ ఊరకున్నారు? అన్న అనుమానం మీకొస్తే అది దేవుని ఉచిత కృప మాత్రమేనని గ్రహించాలి. ఎందుకంటే వీరు మార్తారని ఎవరైనా హెచ్చరించినా, బుద్ధిచెప్పినా మారొచ్చని దేవుడు వహించిన దీర్ఘశాంతమే. ఇది లేఖనసత్యం. గద్ధించువారిని దేవుడు లేపి వీరిని గద్ధించినా ఆ గద్ధింపును వీరు పెడ చెవిన పెడితే జరిగే దారుణాలు అంతింతని చెప్పలేం.

దేవునికి దీర్ఘశాంత ముంటుందని వ్రాయబడిందేగాని శాస్వత శాంత ముంటుందని వ్రాయబడలేదని గ్రహించాలి. ఇతరులు చేసిన సహాయంతో ధనవంతులుగా చలామని అవుతున్న వీరి జీవితాల్లో 'దేవుని శాంతం' ఎప్పట్నుండి మొదలైందో ఎవరికెరుక? ఆ దీర్ఘశాంతము ముగిసే కాలం రాకమునుపే అట్టివారు మారుట మంచిదని గ్రహించాలి. ఏమీలేని రోజుల్నుండి నేటివరకూ ఏలోటూ లేకుండా చూసే దేవుడే మన జీవితం కడమట్టుకు చూడగల సమర్థులని ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మన మట్టుకే కాదు గాని మన కుటుంబస్థుల వల్ల ఆయన సేవాపరిచర్యలు జరిగేంత కాలం ఆయన కాచికాపాడ గల సమర్థులని గ్రహించుట అత్యావశ్యం అదే ఓ ఆశీర్వాదం.

క్రీస్తును నమ్మిన తర్వాత మన బ్రతుకుల్లో అనేక శ్రమలు రాక తప్పదు. తగు సహాయం దయ చేస్తూ విడుదలనిచ్చే దేవున్నే మనం కలిగున్నాం. కాబట్టి మన బ్రతుకుకాలంలో మన పిల్లలకు బైబిలును నేర్పుదాం. వారికి బ్రతుకును దేవుడే నేర్పుననుటలో సందేహం వలదు. దేవునికి అప్పగించుకొన్న ప్రతి కుటుంబం క్రమక్రమంగా ఈ లోకంలో కూడా ఆశీర్వదించబడుట తథ్యం. ఇది లేఖన సత్యం.

*మన జీవితాల్లో అట్టి ఆశీర్వాదాలు మెండుగా పొందాలంటే దేవుడు మనల్ని నమ్మి అప్పగించిన ఆయన పనిని ఎటువంటి మోసాలకు తావు లేకుండా చేయాలి. మోసగించుటకు ప్రయత్నించి కుటుంబంలో కష్టాలు, నష్టాలతో అల్లకల్లోలం మీయంతట మీరే సృష్టించుకోకండి. కుటుంబ సాక్ష్యం పోగొట్టుకోకండి. దేవుని ఎవరూ మోసగించలేరు జాగ్రత్త సుమా!*

బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....



ధుర్భోధకులకు చెక్ పెట్టే....?!

# "దేవుని జ్ఞానము చెప్పినదేమనగా"

**★ ఆయన గలిలైయయందంతట 'వారి' సమాజమందిరములలో ప్రకటించుచు దయ్యములను వెల్లగొట్టుచుండెను**

నేడు ఎందరో తమకు సొంత మందిరాలు కావలెనని ఆసక్తి చూపుతున్నారు. వాటి కోసం అనేకుల యొద్దకు తిరుగుతు ప్రయాస పడుతున్నారు. అందువల్ల వాక్యాన్ని ప్రకటించే అమూల్యమైన సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న మాటలే ఎక్కువగా విన్పడుతున్నాయి. కాబట్టి వాక్యాన్ని ప్రకటించుటకే క్రీస్తు శిష్యులైన వారు అధిక సమయమిస్తేనే మేలు. వాక్యాన్ని ప్రకటించుటకు ఏవి అవసరమో అవన్నియు సమకూర్చే శక్తిగల దేవున్నే మనం కలిగియున్నాం. పై వాక్యంలో 'వారి' సమాజమందిరాల్లో యేసు బోధించినట్లు వ్రాయబడుట చూస్తున్నాం. అలాగే మన ప్రాంతాల్లో కూడా నేడు అనేకమైన సమాజమందిరాలు చూస్తున్నాం. ఒక్కోసారి మనము అలాగే అనేక శుభాశుభకార్యాలకు వాటిని బుక్ చేసుకుంటూ వాడుతున్నాం. కాని దేవుని వాక్యం ఆయా ప్రాంతవాసులకు వెదజల్లేందుకు మాత్రం వాటిని వాడినట్లు ఎక్కువగా చూడలేము. సొంతమందిరాల నిర్మాణాలకై అనేకుల చుట్టూ తిరుగుటకంటే ఆయా సమాజమందిరాల్ని దేవుని వాక్యం వెదజల్లుటకు వాడుట మేలన్న అనేకుల మాటలు ఎంతైనా ఆలోచింపదగినవే. సొంత మందిరాలకై వెంపర్లాడుతూ తిరిగేవారు వారున్న ప్రాంతాల్లో వారికి సొంతమందిరం పొందుట దేవునికిష్టమా? లేక ఆ ప్రాంతం వారంతా దేవుని వాక్యం వినుట దేవునికి ఇష్టమా? ఆలోచించాలి.

సొంతమందిరాలకై ప్రయాసపడుతూ దేవుడిచ్చిన కాలాన్ని సమయాన్ని వ్యర్థపరచరాదని గ్రహించుట సేవకులకు శ్రేయస్కరం. సేవకులెవరైనా తమకు కావాల్సింది మందిరంగా పిలువబడే ఎటువంటి కట్టడమూ కాదని గ్రహించాలి. దానివల్ల దేవునికే ప్రయోజనమూలేదు. ఒకనాడు దేవుని మందిరముగా భాసిల్లినవెన్నో తర్వాతి తరాల్లో అమ్మబడుట చూస్తున్నాం. ఇది దేవుని దృష్టిలో చాలా భ్రష్టత్వం! సేవకులు బిడ్డల్ని దేవునిలో సక్రమరీతిలో పెంచకున్న యెడల వారు వాటిని కేవలం ఆస్తులుగానే పరిగణించుట సహజం. కాబట్టి వాటిని వారి అవసరాలకొలది అమ్మివేయుట సహజాతిసహజం. సేవకులైనా, ఎవరైనా గ్రహించాల్సింది ఒక్కటే! మన దేహమే దేవునికి ఆలయమని. బైబిల్లో బయల్పరచినట్లు సమస్త మానవ దేహాలు ఆయనకు ఆలయాలుగా మారాలి. అట్టి బాధ్యతను దేవుడు తన్ను ఎరిగిన వారికి అప్పగిస్తారు. అందు మనమున్నందుకు 'దేవునికి స్తోత్రము'. దేవుడు అప్పగించిన పని యందు ఆసక్తి గలిగి సంపూర్ణం చేయుటకు మనమంతా ఇష్టపడి కష్టపడాలి. ఈ లోకసంబంధమైన ఎటువంటి కట్టడము ఆయనకు అక్కర్లేదు. మనలో ఆయన ఉండి సంచరిస్తూ తన కార్యాలు మన యందు చేస్తారన్న బైబిలు మాట నమ్మాలి.అలా చేసేవారందరూ ఈలోక యాత్రానంతరం తన యొద్దకు చేరాలన్నది ఆయన ప్రగాఢ వాంఛయైయున్నది. ఆకోరిక తీర్చుటకు ప్రయాసపడువారే దేవుని జతపనివారు, నమ్మకమైన దాసులు, శిష్యులు మొదలగు అనేక రకములుగా తమ పరిచర్యలతో ఈ లోకంలో విలసిల్లి తుదకు యేసుక్రీస్తును బట్టి దేవుని చెంతకు చేరగలరు. బైబిలు బయల్పరుస్తున్న సత్యమిది.

**★ యేసు 'వారి' సమాజమందిరములలో బోధించుచు, దేవుని రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు, ప్రజలలోని ప్రతి వ్యాధిని రోగమును స్వస్థపరచుచు గలిలైయయందంతట సంచరించెను. ఆయన కీర్తి సురియ దేశమంతట వ్యాపించెను.**

యేసు ఓ ప్రాంతంలో దేవుని కార్యాలు చేస్తే దేశమంతటా ఆయన కీర్తి వ్యాపించినదని లేఖనం సాక్ష్యమిస్తుంది. అందును బట్టి మనం కూడా అలా చేస్తే మన కీర్తి ప్రసిద్ధి అవుతుందనుటలో సందేహం లేదు. ఎందుకంటే దేవునికెట్టి పక్షపాతము లేదు. మనల్ని అలాగే చెయ్యాలన్న కోరికతోనే దేవుడు ఆయా లేఖనాలను వ్రాయించారు. అవి చదివి గ్రహించి మన బ్రతుకుల్లో వాటిని ఆచరిస్తే చాలు. అపుడు కీర్తన్నది దానంతటదే మన దగ్గరకొస్తుంది.ఇది సత్యదేవుని నిత్య సంకల్పం.

**దేవుడే బైబిలునందు మనం ఆయన ఆలయాలమైయున్నామని మన గురించి గొప్పగా వ్రాయించారు. అది గ్రహించాల్సిన అవసరత మనదే. అంతేగాని శరీరమన్న ఈ దేవాలయంతో ఎక్కడో దేవుడున్నాడనుకొని అక్కడకు ప్రయాసతో వెళ్లుట ఎంత వరకు సమంజసం? ఆలోచించండి! అయితే దర్శించుటకు అవకాశమున్నవారు లోకంలో ఎక్కడికైనా వెళ్లి ఏ స్థలాన్నైనా దర్శించొచ్చు. లోకంలో దర్శనీయ స్థలాలు అనేకం కలవు. వాటిని దర్శించుట తప్పని నా భావన కాదు.వాటిని దర్శనీయ స్థలాలుగానే చూడాలి.. భావించాలి. ఒక్క రాతినే విగ్రహంగా మలచి పూజించొద్దన్న దేవుని మాటను బట్టి విగ్రహారాధన కూడదని మనం బోధిస్తున్నాం. కాని మనలో అనేకులు అనేక విధాల విగ్రహారాధనలో పడిపోతున్నట్లు లేఖన పండితులు బాధ వ్యక్తపరస్తుంటారు. అలాగే దేవుడు అనేక రాళ్లతో నిర్మాణమైన 'గోడ' యొద్దకు వెళ్లి ఏడ్చుట సహిస్తాడా? ఎట్టి పరిస్థితుల్లోనూ సహించడని ఎరగాలి. లేఖనావగాహన కలిగినవారి మాటలు వినుట ఎంతో శ్రేయస్కరం.**

# ఏది దేవాలయం

★ మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — యేసు, క్రీస్తా?

ఒకసారి ఒక దగ్గర యేసుక్రీస్తు బోధ చేస్తున్నారు. రకరకాల జనం గుమిగూడారు. అప్పటివరకు యూదులు చేస్తున్న కొన్ని ఆచారాలను ఖండించారు. వింటున్న వాళ్లలో కొందరికి విస్మయం కలిగింది. మనవాళ్లు చంపాలని ప్రయత్నిస్తున్నది ఈ యేసునేకదా? ఇంత బహిరంగంగా యూదాచారాలను విమర్శిస్తున్నా- ఆయన్ని ఒక్కమాట కూడా తప్పుపట్టడం లేదేంటి? మన మతాధికారులు ఈయాన్ని క్రీస్తు అని అంగీకరిస్తున్నారో ఏంటో? కాని క్రీస్తు ఎక్కడి నుంచి వస్తాడో, ఎలా వస్తాడో ఎవరికీ తెలియదుగదా. మరి ఈ యేసు వచ్చింది ఎక్కడి నుండో మనందరికి తెలుసుగదా? ఇతని కుటుంబం మన మధ్యలోనే వున్నారు గదా?

వాళ్ల గుసగుసలు రుసరుసలు యేసుకు తెలిసిపోయాయి. బిగ్గరగా అన్నాడు. "ఔను, నేనెవరినో మీకు తెలుసు. తెలియంది మాత్రం, నేను స్వతహాగా రాలేదని, నన్ను దేవుడు పంపిచాడని. ఆయన దగ్గర నుంచి వచ్చాను గనుక నాకు తెలుసు. దాని అర్థం : అసలైన దేవుడిని వదిలేసి, మీ పితరుల ఏర్పాటు చేసిన ఆచార వ్యవహారాలను పట్టుకు వ్రేలాడుతున్న మీకు, నేను ఈ లోకానికి ఎందుకు వచ్చానో, ఎలా వచ్చానో, నేను యేసును మాత్రమే కాదు, క్రీస్తును అని తెలియదు.

ఇది బైబిలులోని కొత్త నిబంధన అనే విభాగంలో యోహాను అనే మహానుభావుడు వ్రాసిన "సువార్త"అనే భాగంలో ఉంది. యేసు వేరు, క్రీస్తు వేరునా? ఏ ఆచారాలను ఆయన విమర్శించాడు? ఎందుకు ఆనాటి మతాధికారులు ఆయన్ని చివరకు సిలువ వేసి మరీ చంపేశారు. ఆయన మళ్లీ ఎలా బ్రతికాడు?

ఈ వివరాలన్నీ కూలంకషంగా ఉన్న క్రొత్త నిబంధన గ్రంథాన్ని చదవండి. ఒకపోస్టు కార్డు మీద వ్రాస్తే ఉచితంగా పొందవచ్చు. అప్పుడు ప్రపంచంలో ఎక్కువ మంది ఆయన్ని దేవుడుగా ఎందుకు కొలుస్తున్నారో తెలుస్తుంది. తెలుసుకోవడంలో తప్పులేదుగా.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!




❖ క్రీ.శ.1956లో జోనాస్‌సాక్ బృందం అభివృద్ధి చేసిన పోలియో మందు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. **మే 1**

❖ క్రీ.శ.1939లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్' పార్టీని స్థాపించారు.
❖ క్రీ.శ. 1939లో ఆక్సిజన్ సిలిండర్ల సాయం లేకుండా 'ఫూ దోర్టీ' అనే భారతీయుడు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించాడు. **మే 3**

❖ క్రీ.శ.1799 నాలుగో 'ఆంగ్లో మైసూరు' యుద్ధంలో బ్రిటిష్ సైనికులు శ్రీరంగపట్నాన్ని స్వాధీనం చేసుకుని టిప్పుసుల్తాన్‌ను బలిగొన్నారు. **మే 4**

❖ క్రీ.శ. 1863న రెడ్‌క్రాస్ సంస్థ స్థాపించబడింది. **మే 8**

❖ క్రీ.శ. 1981లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు దేశ్‌ముఖ్ మరణించారు.
❖ క్రీ.శ.1986లో ఎవరెస్టు పర్వతం ఎక్కిన మొదటి విజేత టెన్సింగ్ నార్కే మరణించారు. **మే 9**

❖ క్రీ.శ. 1961 హైదరాబాద్‌లో ప్రముఖ సమావేశ మందిరం, రవీంద్రభారతి ప్రారంభమైంది. **మే 11**

❖ క్రీ.శ.1895న ప్రసిద్ధ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి జన్మించారు. **మే 12**

❖ క్రీ.శ.1857 మలేరియా వ్యాధి కారకాన్ని కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ అల్మోరాలో జన్మించారు. **మే 13**

❖ క్రీ.శ.2004లో డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి ఆంధ్రప్రదేశ్ 20వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. **మే 14**

❖ క్రీ.శ. 1803లో గోదావరి నదిపై ఆనకట్టు నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా మిగిలిపోయిన ఆర్థర్ కాటన్ జననం.
❖ క్రీ.శ.1918 అమెరికన్ పోస్టల్‌శాఖ ప్రపంచంలోనే మొట్టమొదటి 'ఎయిర్‌మెయిల్ సర్వీసు'ను ప్రారంభించింది. **మే 15**

గందరగోళంలో...

# బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ

## ఇండియా ఇంటర్నేషనల్ (BOUII)



బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఇండియా ఇంటర్నేషనల్ (BOUII) వ్యవస్థాపకులు పి.డి సుందర్రావు, యూనివర్సిటీ మరియు ప్రిన్సిపాళ్ల పై వస్తున్న ఆరోపణల్లో నిజానిజాలేంటి? BOUII బోధల్లో దుర్బోధలున్నాయా? ప్రిన్సిపాళ్లమంటూ ఇంటర్నెట్‌లో ఇష్టానుసారంగా బోధలు చేస్తున్నారా? వారికి తప్ప బైబిలు మరెవ్వరికీ తెలియదా? ఇలా అనేకానేక విషయాలపై 'క్రైస్తవనాడు' త్వరలో స్పందించనుంది.

సత్యాసత్యాలేంటో పాఠకులు ఎరగాలన్నదే మా కోరిక. సత్యాన్ని ప్రకటించుటలో, తప్పుడు బోధలను ఖండించుటలో 'క్రైస్తవనాడు' ఎప్పుడూ ముందే ఉంటుంది. అందుకే 'క్రైస్తవనాడు' వివరణలంటే పాఠకులకు సంతోషం. దుర్బోధకులకు, సేవ పేరున సామ్రాజ్యాలు నిర్మించుకొంటూ, విశ్వాసుల సొమ్ములు దండుకుంటూ, కోట్లాది రూపాయలు పోగేసుకుంటున్న వారికి మాత్రం 'క్రైస్తవనాడు' అంటేనే ముచ్చెమటలు పట్టేస్తాయి. ఇది అనేక పాఠకుల నమ్మకం.. వారిచ్చే సాక్ష్యం. సంచలనాత్మక విషయాలు బైబిలును బట్టి వ్రాయుట దేవుడు నాకిచ్చిన ఓ వరమన్న పాఠకుల సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రము' – ప్రేమతో బ్రదర్ వై.కనక రాజు

# హైద్రాబాద్‌లో చర్చి ఆస్తుల గొడవ

**ఈ మధ్యకాలంలో ఎక్కడ చూచినా క్రైస్తవ సంస్థల ఆస్తులకు సంబంధించన గొడవలే! ఇప్పుడు హైద్రాబాద్‌లో. ఆ మధ్య విశాఖలో. అంతెందుకు చర్చి ఆస్తుల విలువ పెరిగే కొలది అక్కడ గొడవలు తప్పట్లేదు. ఈ రోజు భక్తసింగ్ గ్రూప్‌కు సంబంధిన గొడవలు బయటపడ్డాయి. దీనంతటికి కారణం ఆస్తులే. క్రైస్తవులకు క్రీస్తు కూర్చమన్నది ఆస్తుల్నా? ఆత్మల్నా? ఆలోచించాలి. అందుకే ఈ గొడవలు. వీటికోసమే 'క్రైస్తవనాడు' బోధలు. 'ఆస్తులు..ఆత్మలు..!' పేరట రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు.**

యునైటెడ్ ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ (UIRC) వ్యవస్థాపకుడు

# షఫి దుర్బోధలు నమ్మొద్దు!

### దుర్బోధల్లో కొన్ని...



❐ యేసుక్రీస్తు 'దేవుడు'కాడు ❐ పాపక్షమాపణకు 'యేసు రక్తం' అవసరం లేదు ❐ యేసు సిలువపై మరణించలేదు.

'ఆ ప్రవక్త' అని బైబిల్లో వ్రాయబడింది మొహమ్మద్‌ను గురించేనని మొన్నటి వరకు ఊదరగొట్టే వారు UIRC కి చెందిన బ్రదర్ షఫి మరియు ఆయన శిష్యులు. దానిపై 'క్రైస్తవనాడు' గతేడాది ఏప్రిల్ పేపర్లో 'సంచలనం' పేరట ప్రత్యేకంగా రెండు పేజీల్లో ఖండించింది. బైబిలును బట్టి 'ఆ ప్రవక్త' యేసుక్రీస్తేనన్నది నిర్ద్వందంగా నిరూపించింది. ఆ ప్రవక్త మొహమ్మద్ కాదని వారికి బుద్ధి చెప్పింది. 'క్రైస్తవనాడు' వ్రాసింది రాష్ట్ర వ్యాప్తంగా వాక్యం కోసం ఆరాటపడే వారికి, పోరాటం చేసే వారికి ఎంతో ఉపయుక్తమైందని ఎందరో కాపర్ల సాక్ష్యం రాష్ట్రమంతా ప్రతిధ్వనించింది. UIRC వారికిమల్లే యేసుపై దుర్బోధలు చేసే మరి కొందరికి 'క్రైస్తవనాడు' పేపరు చానాళ్లుగా పంపుతున్నాం. ఇప్పటి వరకు వారెవ్వరూ 'క్రైస్తవనాడు' వ్రాసిందాన్ని ఖండించలేక పోయారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

ఇప్పుడు కొత్తగా వారు పైన మీరు చదివిన అంశాలకు సంబంధించి దుర్బోధలు చేస్తున్నారు. బైబిల్లో పట్టులేని వారు వారి మాయలో పడి'పోతున్నారు'. అందుకే వాటిపై 'క్రైస్తవనాడు' వివరణ ఇవ్వనుంది. 'సంచలనం' పేరట 'క్రైస్తవనాడు'లో వ్రాయబడుతున్నవేగాక మరెన్నో సంగతులు బైబిలు మర్మాలు తెలిపేవే. అవన్నీ చదవాలని పాఠకులను కోరుతున్నాం. వాక్యం కోసం పోరాటమే మమ్మల్ని ఇంతలా దేవుడు వాడుకోవడానికి కారణమైందన్నది మా కుటుంబం నమ్ముతుంది. వాక్యానుసారంగా వివరించబడుతున్న 'ప్రతి అంశం' మనలో అందరికీ చేరాలి.. తద్వారా అందరూ మేలుపొందాలి. దుర్బోధకుల ఆట కట్టించాలి. అలా జరగాలంటే పాఠకులైన మీరందరూ వ్రాయబడిన వాటిని మీకు వీలున్నంత మందితో పంచుకోవాలని కోరుతున్నాం. అదే మీరు మాకిచ్చిన 'కానుక'. మీ ద్వారా మేమట్టి కానుకలనే ఆశిస్తున్నాం. మనల్ని ఆశీర్వాదకరంగా నిరంతరం నడుపుతున్న దేవునికి, ఆయన కుమారులైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తూ... - ప్రేమతో బ్రదర్ వై.కనక రాజు




# CYF INDIA

## అధ్యక్షులుగా రెవ. మూర్తి రాజు

న్యూఢిల్లీ : సివైఎఫ్ ఇండియా జాతీయ అధ్యక్షునిగా రెవ. మూర్తి రాజు(కాకినాడ) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ మినిస్టర్స్, కాకినాడ ఎం.ఎల్.ఏ, నాయకులు, క్రైస్తవనాయకులు పాల్గొన్నారు. రక్షణ ఛానల్ సి ఎం డి బ్రదర్ జక్కుల బెన్‌హర్ కార్యక్రమానికి ఛైర్మన్‌గా వ్యవహరించారు. కాకినాడ నుంచి స్థానిక క్వయర్ పాటలు పాడగా, జాతీయ అధ్యక్షునిగా తన్ను ఎన్నుకున్నందున రెవ.మూర్తి రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఆద్యంతం ఓ క్రమంలో జరిగించబడుట ప్రభువు కృపేనన్నారు కాకినాడ సివైఎఫ్ వారు.







లోకోక్తులు : ■ భూమ్మీద మనిషంత గొప్పవాడు లేడు. మనిషి మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు. / ■ ఓర్పుకి, మొండితనానికి తేడా ఏమిటంటే, ధృడచిత్తం వల్ల ఒకటి వస్తే అది లేకపోవడం వల్ల రెండోది వస్తుంది.

లోకోక్తి : గ్రంథాలు ఏనాడూ మతాలను సృష్టించవు; మతాలే గ్రంథాలను సృష్టిస్తున్నాయి. - స్వామి వివేకానంద



❏ సింహాలు వేటాడ్డానికి అంతగా ఇష్టపడవు. బద్ధకంగా పడుకుంటాయి. వాటి గుంపులో వేటాడే బాధ్యత 90 శాతం సివంగులదే.




❏ డిస్నీ కార్టూన్ చిత్రాల్లో కనిపించే కోట పేరు స్లీపింగ్ బ్యూటీ క్యాజిల్. డిస్నీ సంస్థ లోగోలో కనిపించే కోట కూడా ఇదే.


❏ ప్రపంచంలో అత్యధికులు వినియోగించే రెండు రకాల స్పైసెస్(సుగంధ ద్రవ్యాలు)... మిరియాలు, ఆవాలు

❏ చలి వల్ల తమ ఆహారపదార్థాలు గడ్డకట్టి పోకుండా ఉండేందుకు ఎస్కిమోలు రిఫ్రిజిరేటర్లను వాడతారు.

❏ పగలగొట్టక ముందు బెర్లిన్ గోడ పొడవు 26.5 మైళ్లు.

❏ ఆండొర్రా దేశంలో పోస్టల్ చార్జీలు ఉండవు. అక్కడ తపాలా సేవలు పూర్తిగా ఉచితం.

❏ మూడు 25 వాట్ల బల్బుల కన్నా ఒక్క 75 వాట్ల బల్బు ఇచ్చే వెలుగు అధికం.





❏ పిల్లి రోజుకు 16గంటలు నిద్రపోతుంది.

❏ కూరగాయలంటే భయపడటాన్ని లాఖనో ఫోబియా అంటారు.

❏ పచ్చిమిరపకాయలో ఉండే క్యాప్సైసిన్ అనే రసాయనం మంటపుట్టేలా చేస్తుంది. దానికి విరుగుడు పాలల్లో ఉండే కేసీన్ అనే రసాయనం.

❏ మన కళ్లు రెండూ ఒకసారి ఒకే దిశలో మాత్రమే చూడగలవు. ఊసరవెల్లి ఐతే తన రెండు కనుగుడ్లనూ ఒకేసారి రెండు దిశలకు తిప్పి రెండు వైపులా చూడగలదు.

❏ అమెరికన్ పార్లమెంటు భవనం ఎత్తు 288 అడుగులు.

❏ ఆవు నెమరువేతలో భాగంగా రోజుకు సగటున 40 వేల సార్లు దాని దవడల్ని కదిలిస్తుందని ఒక అధ్యయనం.

❏ నాలుగు లీటర్ల పెట్రోలు సముద్రంలో కలిపితే అది 28,39,058 లీటర్ల నీటిని కలుషితం చేయగలదు.



❏ 'సహారా' అంటే అరబిక్ భాషలో ఎడారి అని అర్థం.

❏ కుడిచేతి వాటం కన్నా ఎడమచేతి వాటం వారు సీసామూతల్ని సులభంగా తిప్పి తీయగలరు.

❏ చరిత్రలో మొట్టమొదటి సారి చేతికి వాచీ(రిస్ట్ వాచ్) ధరించిన వ్యక్తి ఒకటో ఎలిజబెత్ రాణి.



❏ ఆల్చిప్పల్లో పూర్తిస్థాయి ముత్యం రూపొందడానికి దాదాపు ఏడు సంవత్సరాలు పడుతుంది.



❏ మొసళ్లకు నాలుక కదలదు. అందుకే అవి ఆహారాన్ని నమలవు. నేరుగా మింగేస్తాయి. దాని కడుపులో విడుదలయ్యే జీర్ణరసాలు ఉక్కును సైతం కరిగించేయగలవు.

# విశాఖ వ్యాలి బైబిల్ కాలేజీ

## రెండోవ స్నాతకోత్సవము



క్రీస్తు సంఘము, విశాఖ వ్యాలి బైబిల్ కాలేజి ఆధ్వర్యంలో సువార్తికులుగా రెండు సంవత్సరాలు శిక్షణ పూర్తి చేసుకున్న పురుషులు 13 మందికి సమతానగర్‌లోనున్న బైబిల్ కాలేజీ ప్రాంగణంలో ఆహూతుల ఆనందోత్సహాల మధ్య ఘనంగా డిప్లొమా ప్రదానం జరిగినది. బైబిలు కాలేజి డీన్ బ్రదర్ యం.జాన్ డీన్ గారు అధ్యక్షతన ఈ స్నాతకోత్సవ కార్యక్రమం నడిపించబడింది. డీన్ గారు అతిధులను సభకు పరిచయం చేసి ఆహ్వానించగా స్థానిక సమతా నగర్ క్రీస్తు సంఘ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందజేసారు.

















ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా అమెరికా నుండి వచ్చిన బ్రదర్ జెర్రి బేట్స్ గారు(కో-ఆర్డినేటర్ ఆసియా, బేర్ వ్యాలి బైబిల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెన్వర్) వారి సతీమణి పాలా గారు మరియు ప్రత్యేక అతిధులుగా జాషువా గూటం గారు (ప్రముఖ టివి మరియు రేడియో ప్రసంగీకులు) వారి సతీమణి కబిత గూటం గారు హాజరైరి. బైబిలు కాలేజి ప్రాంగణమున్న సమతా నగర్ యొక్క వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ సి. హెచ్. చంద్ర శేఖర్ గారు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

విశిష్ట అతిధి బ్రదర్ జెర్రీ బేట్స్ గారు మాట్లాడుతూ వారు ఈ కోర్సు పూర్తి చేసినందుకు వారిని వారికి సహకరించిన వారి కుటుంబాలకు అభినందనలు తెలియజేసారు. సువార్తికులుగా తర్ఫీదు అయిన వారు ఈ ప్రపంచంలో ఎంతో అవసరమని, వీరి ద్వారా సువార్త అనేకులకు ప్రకటించబడాలని తద్వారా కొన్ని వేల మంది దేవుని కుమారులు కాగలరన్నారు. ఇటువంటి పరిచర్య నిమిత్తం తీర్మానం చేసుకున్న వీరి పట్టా ప్రధానోత్సవ కార్యక్రమానికి సతీమణితో కలసి హాజరు కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని చెప్పారు. ఇంత గొప్ప సువార్తికులను తయారుచేసే బాధ్యతను చేపడుతున్న కాలేజి డైరెక్టర్ మరియు ఫాకల్టీని అభినందించారు.

ప్రిన్సిపాల్ యం.విజయకుమార్ గారు విద్యార్థుల పేర్లు పిలువగా జెర్రీ బేట్స్ గారు BBS (బ్యాచులర్ ఇన్ బిబ్లికల్ స్టడీస్) డిప్లొమా బహుకరించగా పాలా గారు బైబిల్ కాలేజి ముద్ర కల్గిన మెడల్ బహుకరించారు. ఉపాధ్యాయ బృందం పాడిన 'సాగెదను నేను యేసు తోడను లోకమంతా ఏసుకై గెల్వ సాగెదన్, సాగెదన్ ముందుకి గెల్వ సాగెదన్' అనే కీర్తన ఆహుతులను ఎంతగానో ఆత్మీయంగా ప్రోత్సహించి, ఉత్తేజపరచింది.

జాషువా గూటం గారు మాట్లాడుతూ మొదటిగా విద్యార్థులు వారు సువార్తికులుగా తర్ఫీదు పొందుటకు ఈ కాలేజిని ఎన్నుకున్నందుకు వారిని అభినందించారు. కాలేజి డైరెక్టర్ మరియు సిబ్బంది ఎంతో సమర్పణతో చేస్తున్న ఈ ఉత్తమమైన కార్యక్రమాన్ని కొనియాడారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు సంఘాలు బలం పుంజుకున్న సంసోను బలంతో పోల్చతగినదన్నారు. అలా పుంజుకుని ఎంతో విస్తరిస్తున్నవని అందుకు ఎన్నో గ్రామాలలో పట్టణాలలో ఏర్పరచబడిన సంఘాలే నిదర్శనమన్నారు. ఈ విద్యార్థుల ద్వారా అది మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఆయన చేతుల మీదుగా సత్యవాణి కార్యక్రమం ద్వారా ముద్రించబడిన పుస్తకాలు కాలేజి వారు విద్యార్థులకు బహుకరించారు. కబిత గూటం గారి చేతులమీదుగా ప్రతీ విద్యార్థికి ఇంగ్లీష్ బైబిల్ బహుకరించారు.

సమతానగర్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ సి. హెచ్. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఈ కాలేజి నిర్వహణ చాలా చక్కగా జరుగుతుందని ఇటువంటి మంచి కార్యక్రమం సమతానగర్‌లో జరగడం విశేషమని తెలిపారు. సమతానగర్ వ్యవస్థాపకులు లయన్ పి.విక్టర్ రాజు గారు కూడా హాజరయ్యారు.

ముగింపుగా బైబిల్ కాలేజి డైరెక్టర్ యం.శామ్యూల్ రాజు గారు మాట్లాడుతూ ఇటువంటి రీతిలో దేవుని రాజ్య సువార్త ప్రకటించుటకు సువార్తికులను తయారు చేసే భాగ్యం దేవుడు ఇచ్చాడని, దీనికి సహకరించిన ఉపాధ్యాయులను, స్థానిక సంఘ సభ్యులను మరియు విశాఖపట్నం ప్రాంత సువార్తికులను ఆయన అభినందించారు. ఇది తానొక్కడే చేసిన కార్యం కాదని, ఇది మన అందరిదని భావించే అందరు ఇందులో పాలిభాగస్తులయ్యారన్నారు. రెండు సంవత్సరములు తర్ఫీదు నిమిత్తం త్యాగం చేసిన వారి సమయాన్ని అభినందించారు. ఈ కార్యక్రమమునకు విచ్చేసిన అతిధులకు ప్రత్యేకంగా అమెరికా నుండి విచ్చేసిన కో-ఆర్డినేటర్ జెర్రీ గారిని వారి సతీమణి పాలా బేట్స్ గారిని కొనియాడారు.

స్థానిక సమతానగర్ సువార్తికులు బ్రదర్ కవిత గారు ముగింపు ప్రార్థన చేయగా, డైరెక్టర్ శామ్యూల్ రాజు గారు ఆహుతులను విందుకు ఆహ్వానించారు. అనంతరం జెర్రీ గారి చేతులమీదుగా విద్యార్థులకు సేవా పరిచర్యలో ఉపయోగించుటకు గాను క్రొత్త సైకిళ్ళు బహుకరించారు. అందుకు ప్రతిగా విద్యార్థులు కూడా ఉపాధ్యాయులను, డైరెక్టర్ గార్ని ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.


## అడ్మిషన్లు జరుగుచున్నవి

ప్రస్తుతం ఈ సంవత్సరం (రెండు సంవత్సరాల BBS కోర్సు) బ్యాచ్‌లో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్స్ జరుగుచున్నవని, ఆసక్తిగలవారు విశాఖ వ్యాలి బైబిల్ కాలేజి డైరెక్టర్ గార్ని 9849546828 ఈ నంబర్లో సంప్రదించాలని కోరారు. తర్ఫీదు అయ్యేవారికి ఉచితంగా నోట్సులు, ప్రింటెడ్ మెటీరియల్ మరియు ప్రతినెల 500/- స్టైఫండ్ ఇవ్వబడుతుందని, సీట్లు పరిమితం అని డైరెక్టర్ తెలియజేసారు.

**SKINNER'S GARDEN BIBLE SCHOOL**
**Church of Christ**
Bikkavolu, E.G.Dist. Andhra Pradesh, INDIA.

**VISAKHA VALLY BIBLE COLLEGE**
MIG - 62, Samatha Nagar, Pedagantyada,
Gajuwaka, Visakha - 44

**Cell : 091-9989922844, 9849546828, 9491291891**

*Advt.*




*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20*